AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aashithanews | akshithatelugudaily

శనివారం 07, మార్చి 2026 | సంపుటి : 16 సంచిక : 100 | పేజీలు : 8+8 వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్









# పంచేందుకు భూముల్లేవ్ !

- చదువుతోనే ఉజ్వల భవిత!!
- ఒత్తిళ్లు వచ్చినా మీ వెంటే ఉన్న
- ఉద్యోగులు బ్రాండ్ అంబాసిడర్లు
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
పంచేందుకు ప్రభుత్వం వద్ద భూముల్లేవని చదువుతోనే ఉజ్వల భవిత సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా శాఖ ప్రక్షాళనకే తన వద్ద ఉందని, పేదలకు సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. అక్రమ కేసులు, అక్రమ సంపాదనతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న వారు ఒక వైపు, చచ్చినా సరే ఎన్నికల్లో గెలవాలని చిత్తశుద్ధితో మేం చేసిన ప్రయత్నం మరో వైపు..

మాటలు, మూటలతో అయితే మేం ఎన్నికల్లో గెలిచేవాళ్లం కాదన్నారు. చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని, పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు, తర్జనభర్జనలు జరిగాయి.

మిగతా 2లో..

## మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి
కొత్వాల్‌గూడ ఎకోపార్క్ ప్రారంభించిన సీఎం రేవంత్

2 లో..

## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం



- 9 నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**
కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ పక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది.

మిగతా 2లో..

## భిన్నమైన ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలు

- ఇండియా టుడే కాన్క్లేవ్-2026కు కేటీఆర్‌కు ఆహ్వానం




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
మార్చి 13, 14 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న ప్రతిష్టాత్మక 'ఇండియా టుడే కాన్క్లేవ్' సదస్సులో ప్రసంగించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఇండియా టుడే గ్రూప్ వైస్ చైర్‌పర్సన్ మరియు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్-ఇన్-చీఫ్ కల్లి పూరీ ఆయనకు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర పాలనా నమూనాను

మిగతా 2లో..

## యావత్ ఇరాన్ నేవీని ముంచేస్తాం

- అసలు యుద్ధం ఆరంభం
- యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం
- అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్



**వాషింగ్టన్, మార్చి 6:**
ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదేలేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా

మిగతా 2లో..



## పది వారాలు పది నాటకాలు


- యాక్షన్ లేదు.. ప్లాన్ లేదు
- 99 రోజులు ఉత్తి దండుగ
- ప్రజలను ఏమార్చే పాలన
- మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**
గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి వైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేంలేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిండని ఆరోపించారు. రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా? అంటూ నిలదీశారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి

మిగతా 2లో..

## సివిల్స్‌లో మెరిసిన ఉమ్మడి వరంగల్ యువత

- పలు ర్యాంకులు కొట్టేసిన విద్యార్థులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**
కష్టపడితే ఏదైనా సాధించవచ్చని ఉమ్మడి వరంగల్ జిల్లా యువకులు నిరూపించారు. దేశంలోనే అత్యున్నత సర్వీస్ అయిన యూపీఎస్సీ ఫలితాల్లో ర్యాంకులు పొందారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి పుట్టెడు దుఃఖాన్నిగుండెల్లో దాచుకొని నానమ్మ పారిశుద్ధ్య కష్టాన్ని కండ్లారా చూసి ఎదిగిన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ తన కృషి, పట్టుదలతో సివిల్స్ ఫలితాల్లో 793వ ర్యాంక్ సాధించి ములుగు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. గ్రూప్-1 పరీక్షల్లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్,

మిగతా 2లో..

## దేశంలో మహిళలకు అపార గౌరవం, అవకాశాలు

- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని క్షత్రియా హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఢిల్లీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని మహిళలకు అపార గౌరవం, అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. “నారీ శక్తి” భావన కేవలం బీజేపీ నినాదం మాత్రమే కాకుండా దేశ నిర్మాణానికి సంబంధించిన జాతీయ మిషన్‌గా మారిందన్నారు.

బేటీ బచావో-బేటీ పఢావో పథకం ద్వారా ఆడబిడ్డలను రక్షించడం, వారికి విద్య, సాధికారత కల్పించడం వంటి మార్పులు సమాజంలో కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ఉజ్వల యోజన ద్వారా పేద మహిళల వంటగదుల్లో పొగ తగ్గి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కోట్లాది పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారమైందని తెలిపారు.

మోదీ ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని రాంచందర్ రావు అన్నారు. మహిళలు రవాణా, వ్యాపారం, పరిపాలన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. గిరిజన మహిళ ద్రౌపది

మిగతా 2లో..

- వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి
- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ






## అసంపూర్తిగా అంబర్‌పేట పై ఓవర్ సర్వీస్ రోడ్డు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధిపై ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.

మిగతా 2లో..




## బాంబు బెదిరింపు

- తనిఖీలు చేపట్టి ఫేక్ కాల్‌గా గుర్తింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ

మిగతా 2లో..



# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి.

దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది. అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఈ మేరకు తమ ఎంపీలు సభలో ఉండి, ప్రభుత్వానికి మద్దతు తెలపాలని బీజేపీ సూచించింది. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కోరుతూ గత నెలలో ప్రతిపక్షాలకు చెందిన 118 మంది ఎంపీలు సంతకాలు చేసి, నోటీసులు ఇచ్చారు. అయితే, నోటీసు ఇచ్చిన తర్వాత నుంచి సభ వాయిదా పడి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

### భిన్నమైన ఆలోచనలు
# సరికొత్త ఆవిష్కరణలు

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించడంలోనూ, రాష్ట్రాన్ని సాంకేతికత మరియు ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో కేటీఆర్ చూపిన నాయకత్వం ఈ సదస్సుకు ఎంతో సందర్భోచితంగా ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ గమనాన్ని అంచనా వేస్తూ, కీలక అంశాలపై చర్చించే వేదికగా ఈ కాన్క్లేవ్ గుర్తింపు పొందింది. భిన్నమైన ఆలోచనలు, స్వేచ్ఛాయుతమైన చర్చలు మరియు సరికొత్త ఆవిష్కరణలకు ఇది వేదికగా నిలుస్తోంది.

ఈ వేదికపై ప్రసంగించిన ప్రపంచ స్థాయి దిగ్గజాల సరసన కేటీఆర్ చేరనున్నారు. ఇప్పటివరకు ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి దేశాధినేతలతో పాటు ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, గీతా గోపీనాథ్ వంటి పారిశ్రామిక మరియు ఆర్థిక రంగ నిపుణులు ప్రసంగించారు. భారతదేశపు మారుతున్న రాజకీయ, ఆర్థిక ముఖచిత్రంపై కేటీఆర్ తన విశ్లేషణను పంచుకోవాలని ఇండియా టుడే గ్రూప్ కోరింది.

# యావత్ ఇరాన్ నేవీని ముంచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు.

తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఫ్లై ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ఫ్లై ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు.

ఇది 2018లోమంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపించి, సర్వీసు రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత జీహెచఎంసీ, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ అధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకొని సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించటానికి సహకరించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు.

# బాంబు బెదిరింపు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రానికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాల కార్యాలయం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. నిత్యం వాతావరణ సమాచారంతో బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర టెన్షన్‌లో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బందిని కార్యాలయం బయటకు పంపినట్లు సమాచారం. ఇటీవల 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. ఇది కూడా అలాంటి ఆకతాయిల పని అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం.

# గల్ఫ్‌కు వెళ్లే 12 విమానాలు రద్దు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి:**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 12 విమానాలు రద్దయ్యాయి. అదే సమయంలో గల్ఫ్ దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు.





# మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

### కొత్వాల్ గూడ ఎకోపార్క్ ప్రారంభించిన సీఎం రేవంత్

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. నేను సీఎం అయిన తర్వా[illegible] చ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని అన్నారు.మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు



శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి, ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# పది వారాలు పది నాటకాలు

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ఎ-లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు. గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తే సారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు.నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీష్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు. అందని గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది బాధితుల సంగతేంటో చెప్పాలని,సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ అడ్డుకట్ట లాంటివన్నీ పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చుకునేందుకు పెట్టుకున్న పేర్లు తప్ప, ఇందులో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పేరిట చేస్తున్న వింత గారడీలను ప్రజలు గమనిస్తున్నారని, దుర్మార్గ పాలనను నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# సివిల్స్‌లో మెరిసిన ఉమ్మడి వరంగల్ యువత

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్పీ శిక్షణ పొందుతూనే తాజాగా విడుదలైన యూపీఎస్సీలో ర్యాంక్‌ను సాధించి అందరికి ఆదర్శంగా నిలిచాడు. హనుమకొండ జిల్లా న్యూశాయంపేటకు చెందిన గుండు అఖిలేష్ ఆల్ ఇండియా సర్వీస్ ఐపీఎస్ 464 ర్యాంకును సాధించి ప్రతిభను చాటాడు. అఖిలేష్ తండ్రి భూపాలపల్లిలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సరస్వతి గృహిణిగా ఇంటి బాధ్యతలను నిర్వహిస్తోంది.అఖిలేష్ 2013లో హనుమకొండ హంటర్ రోడ్డులోని వరంగల్ పబ్లిక్ స్కూల్లో పదో తరగతిలో ఉత్తమ ర్యాంకును సాధించాడు.అఖిలేష్ యూపీఎస్సీలో విజయం సాధించడం పట్ల తల్లిండ్రులు, స్థానికులు హర్షం వెలిబుచ్చారు. కాజీపేట పట్టణం 61 వ డివిజన్ ప్రశాంత్ నగర్ ఫేస్ 3లో నివాసం ఉంటున్న అట్ల తరుణ్ తేజ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాలలో 123వ ర్యాంకు తో సత్తా చాటారు. కుమారుడు సివిల్ సర్వీస్‌లో మెరుగైన ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు అట్ల రవీందర్- అమరావతి సంతోషం వ్యక్తం చేశారు.




# పంచేందుకు భూముల్లేవ్!

(మొదటి పేజీ తరువాయి)

20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను.మీరు కోట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. కృష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టినప్పుడు ఆ నాటి పాలకులు సండ్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్‌తో పాటు నన్ను బయటకు గెంటివేశారన్నారు.

నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం.కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు. మిత్రధర్మాన్ని నేరవేర్చాడు..

నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అండగా నిలబడ్డానుఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య నానుతూ ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు. ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు.

మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్‌ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. సభకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం అధ్యక్షత వహించారు.

# దేశంలో మహిళలకు అపార గౌరవం, అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

ముర్మును దేశ రాష్ట్రపతిగా ఎన్నుకోవడం, నిర్మలా సీతారామన్ దేశ రక్షణ మంత్రిగా, ప్రస్తుతం ఆర్థిక మంత్రిగా పనిచేయడం మహిళా సాధికారతకు నిదర్శనమని పేర్కొన్నారు. మహిళల రాజకీయ సాధికారత కోసం పార్లమెంట్, అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే "నారీ శక్తి వందన్ అధినియమ్"ను మోదీ ప్రభుత్వం ఆమోదించడం చారిత్రక నిర్ణయమని చెప్పారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, మహిళలకు ఇవ్వాల్సిన రూ.2500 ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి పథకం కింద బంగారం వంటి హామీలు అమలులోకి రాలేదని అన్నారు. ప్రజలు ఈ పరిస్థితులను గమనిస్తున్నారని, తెలంగాణలో మార్పు కోసం మహిళలు ముందుకు వచ్చి బీజేపీతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఇఫ్తార్‌లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

మిర్యాలగూడ నియోజకవర్గ ఇందిరమ్మ కాలనీ మదీనా మస్జీద్ లో శుక్రవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



ఎమ్మెల్సీ, ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం ముస్లింలు పాల్గొన్నారు.

# మూడు వారాల్లో క్యాతన్ పల్లి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి:**

క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్‌ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో



బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది. దీనిపై బీఆర్‌ఎస్ పార్టీ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.



## పారిశుధ్యంపై విప్లవాత్మకంగా
# ముందుకు సాగాలి

**ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి: జిల్లా కలెక్టర్ కె.హరిత**

ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:
పారిశుధ్యంపై విప్లవాత్మకంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సమీకృత కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులు చేపట్టి చెత్తను సేకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే పారిశుధ్యం లోపించడమే కాకుండా పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని సూచించారు. ఎవరైనా చెత్తను రోడ్డుపై వేస్తే దానిని తీసి డస్ట్‌బిన్‌లో వేయాలని గాంధీజీ సూత్రాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజలు బాధ్యతగా తీసుకుని చెత్తను రోడ్డుపై వేయకుండా మున్సిపల్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారావు, ఆర్డీవో లోకేశ్వరరావు, డీడబ్ల్యూఓ భాస్కర్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి, హార్టికల్చర్ అధికారి నదీమ్, వెటర్నరీ అధికారి సురేష్, మత్స్యశాఖ అధికారి సాంబశివరావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహంకాళి జాతరకు కలెక్టర్‌కు ఆహ్వానం

ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:
జిల్లాలోని రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోనీ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళి దేవస్థానం ఆలయం వద్ద జరిగే మహంకాళి జాతర ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కె హరిత కు ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ శుక్రవారం అందజేశారు. ఈ



సందర్భంగా జాతర మహోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆలయ విశిష్టత గురించి కలెక్టర్ కు అర్చకుడు వివరించారు. ఏప్రిల్ 2న శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, 3న జాతర మహోత్సవంనిర్వహించడం జరుగుతుందని అర్చకుడు తెలిపారు. జాతర సందర్భంగా బోనాలు, రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. మహోత్సవానికి మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా తో పాటు మహారాష్ట్ర నుండి భక్తులు తరలి రానున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్చరీ పోటీల్లో తుమ్మ ఇషాన్ ప్రతిభ

**బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక**

కరీంనగర్, అక్షిత బ్యూరో :
కరీంనగర్ నగరానికి చెందిన తుమ్మ ఇషాన్ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మార్చి 02న కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ పోటీల్లో ఇషాన్ ఈ ఘనత సాధించాడు. కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మ ప్రవీణ్ కుమార్ తనయుడైన తుమ్మ ఇషాన్, అండర్ 13 కాంపౌండ్ విభాగంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. తన గురి తప్పని నైపుణ్యంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఇషాన్, ఈ నెల 8వ తేదీన



హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఇషాన్ తల్లిదండ్రులు, కోచ్ అభిషేక్ అతడిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే విధమైన ప్రతిభను కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, తద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు. ఇషాన్ సాధించిన ఈ విజయం పట్ల కరీంనగర్ ఆర్చరీ క్రీడాకారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక
# 99 రోజుల కార్యచరణ...

**ర్యాలీ ద్వారా పట్టణ ప్రజలకు అవగాహన....**

సిద్దిపేట, జిల్లా అక్షిత ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ర్యాలీని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ప్రారంభించారు, ఈ ర్యాలీని పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు... ర్యాలీలో




పురపాలక సంఘ సిబ్బంది, మార్నింగ్ వాకర్స్, పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని బహిరంగ ప్రాంతాలలో చెత్త వేసి ఇతరులకు హాని కలిగించవద్దు అని కోరారు, అలాగే బహిరంగ ప్రాంతాల్లో మలవిసర్జన చేయకూడదని పబ్లిక్ టాయిలెట్లు సద్వినియోగం చేసుకోవాలని, ఇంట్లో వెలుపడే చెత్తను తప్పనిసరిగా వేరు చేసి చెంతబండికి ఇవ్వాలి అని తెలిపారు... ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ప్లాస్టిక్ వాడడం వలన ప్రాణాంతకమైన క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంది అని అన్నారు, అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞను చేయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6 2026 నుండి మార్చ్ 15 2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మున్సిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని, సిద్దిపేట అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను ఉమ్మడి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక అమలుపై ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్.పి. అఖిల్ మహాజన్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, , మంచిర్యాల జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టు లకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సాధించాలని, మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించాలని తెలిపారు. వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, సిఎంఆర్ వ్యవహారంలో మిల్లర్ల నుంచి ధాన్యం రికవరీ, కేసుల పురోగతి వంటి అంశాలపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని తెలిపారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితాను ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ పై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు,




కళాశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, అమలుకు సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను 10–15 రోజుల్లో పరిష్కరించాలని, అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, వారి పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారులకు సిఫారసు చేయాలని, దీనితో బాధితులకు సకాలంలో సాంత్వన లభిస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు కుల, నివాస, ఇతర అర్జీలను నిబంధనలకు లోబడి పరిశీలించి సకాలంలో ఆన్ లైన్ లో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాసర సరస్వతీ ఆలయంలో అన్ని సేవలను ఆన్ లైన్ లో అందుబాటులోకి తేవాలని, బాసర ఐ ఐ ఐ టిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 2 సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కృషి




చేయాలని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పని చేసి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెంచాలని అన్నారు. జిల్లాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, రోడ్ల భద్రత, సురక్షిత ప్రయాణానికి చర్యలు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ, పిల్లల భద్రత, డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు, విద్య, యువత–క్రీడల అభివృద్ధి, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో సమన్వయంతో, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఫలితాలు కనిపించేలా పని చేయాలని సూచించారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రేమించండి - సమాజానికి సేవ చేయండి

- **నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి..**
- **సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

కల్వకుర్తి అక్షిత న్యూస్:
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించండి సమాజానికి సేవ చేయండి మీరు నాకు రక్తం ఇస్తే – నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను"అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని,

దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని, ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత



యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు, "నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్" ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చారని, ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని,

దేశఅభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు.

అలాగే మిత్ర ఫౌండేషన్ వారు తమ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తమ సేవా కార్యక్రమాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా తమ 100 కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా




నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని మిత్ర ఫౌండేషన్ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఫౌండేషన్ సభ్యులకు తన అభినందలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో. మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత మరియు మిత్ర ఫౌండేషన్ సభ్యులు, స్థానికప్రజాప్రతినిధులు, నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక ప్రజల పాలన

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికకు శ్రీకారం**

**హాజరైన సిడిఎంఏ డైరెక్టర్ జి.మమత**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:
మున్సిపాలిటీకి ప్రగతి వెలుగులు తీసుకురావడమే లక్ష్యంగా 99 రోజుల కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల కార్యక్రమానికి షాద్ నగర్ మున్సిపాలిటీలో శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిలర్ల సహకారంతో ప్రతి వారంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసి మున్సిపాలిటీని ఆదర్శంగా నిలబెట్టాలని సూచించారు. మున్సిపాలిటీ నిధులతో పాటు తాను కూడా నిధుల పరంగా సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేస్తే సమస్యలు వాటి అంతట అవే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. కార్యక్రమాలకు సంబంధించి రూపొందించిన షెడ్యూల్ ను అనుసరిస్తూ ప్రగతి వెలుగులు అందించాలని సూచించారు. కొత్త పాలకవర్గం ఈ కార్యక్రమాన్ని ఒక సవాలుగా తీసుకొని ముందుకు సాగాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో సిసి రోడ్లు,




కాలువలు, ఇతర నిర్మాణ కార్యక్రమాలు ఇప్పటికే పెద్ద ఎత్తున చేపట్టామని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. నిధులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

**పర్యావరణ పరిరక్షణ లక్ష్యం..**

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సి డి ఎం ఏ డైరెక్టర్ జి. మమత కోరారు. కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతివార్డులోనూ పారిశుద్ధ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మొక్కలు నాటడం, సమస్యలు తీర్చడం లక్ష్యంగా ఈ



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు ఈగలు, దోమలు, పందులు ఎక్కడ కనిపించకుండా ఎప్పటికప్పుడు మందులు చల్లుతూ వీధులను పరిష్కారంగా ఉంచాలని సూచించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇక పారిశుధ్యం లక్ష్యంగా పాలనా వ్యవస్థను ముందుకు నడిపించాలని ఆమె వెల్లడించారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తానని ఆమె స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, కౌన్సిలర్లు అగునూరు విశాలా విశ్వం, శ్రావణి, లక్ష్మీ ప్రసన్న, ఎస్పీ శివ, పినమోని గోపాల్, మురళీమోహన్ (అప్పి), పెంటయ్య, కళ్యాణ్ కార్ దిలీప్, వాణి, శిరీష, రిజ్వానా బేగం, అశోక్, మరియంబేగం, జయలక్ష్మి, నాజియా బేగం, ఆరిఫ్ బేగం, అనిత, శారదా, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

# రేపాల జాతరలో ప్రత్యేక ఆకర్షణగా బొల్లం మల్లన్న

**స్వయంభు రేపాల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

- **స్వామివారి ఆశీస్సులతో భక్తులకు సేవ**
- **బొల్లం మల్లయ్య యాదవ్ చేతులు మీదుగా అన్నదానం ప్రారంభం**
- **తిలకం దిద్ది స్వాగతం పలికిన మహిళలు**
- **జాతరలో మార్మోగిన మల్లన్న.. మల్లన్న**

మునగాల, అక్షిత న్యూస్: సూర్యపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న పావనమైన జాతర మహోత్సవాలు గత పది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మికోత్సా



హంతో కొనసాగుతున్నాయి ఈ మహోత్సవాల చివరి దినమైన శుక్రవారం వసంతోత్సవ మహోత్సవం ( గాందోలి) సందర్భంగా



ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో నిండిపోయి, భక్తి పరవశ వాతావరణం అలుముకుంది.

ఈ పవిత్ర సందర్భంలో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వామివారి దివ్య సన్నిధికి విచ్చేసి, పరమ భక్తి భావంతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్వామివారి పాదసేవను ఆచరించి దివ్య అనుగ్రహం, కృపాకటాక్షాలు పొందారు.

అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మల్లయ్య యాదవ్ కి గజమాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది స్వాగతం పలికారు. మల్లన్న అభిమానులు, యువకులు మల్లన్న, మల్లన్న అంటూ జాతరలో వసంతోత్సవం సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బొల్లం మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా పుణ్యప్రదమైన మహా అన్నదాన సేవా కార్యక్రమం ఘనంగా



ప్రారంభమైంది. స్వామివారి ప్రసాదంగా భావించి భక్తజనులకు భక్తి భావంతో అన్నసంతర్పణ నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.

రేపాల గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మహిమ అపారమైందని, ఈ దివ్య క్షేత్రాన్ని దర్శించిన ప్రతి భక్తులపై స్వామివారి దివ్య అనుగ్రహం, ఐశ్వర్యం ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. భక్తులందరికీ స్వామివారి శాంతి, సౌభాగ్యం, క్షేమం కలగాలని ఆకాంక్షించారు.

ఈ మహోత్సవ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకొని భక్తుల కుటుంబాల సౌఖ్యం, సమృద్ధి, ఐశ్వర్యం కోసం పూజలు నిర్వహించామని తెలిపారు. .

స్వామివారి దివ్య కృపాకటాక్షాలు సమస్త భక్తజనులపై నిత్యం ప్రసన్నంగా ఉండాలని మనసారా ప్రార్థించారు. ఆలయం అంతా భక్తులతో జై లక్ష్మీనరసింహస్వామి జై అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో రేపాల సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, పల్లి ఆదిరెడ్డి, సారిక పెద్ద రామయ్య, గుండు దేవదాసు, గండు హనుమంతు, పోనుగోటి రంగా, మొగిలిచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక





## బీడీ కూలీ పెంపుకై 12న చలో చిన్నచింతకుంట

**మక్తల్, అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని లంకాల,నర్వ గ్రామాల్లోని బీడీ ఫ్యాక్టరీల దగ్గర తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి.యు.సి.ఐ)ఆధ్వర్యంలో రెడ్డి,పసాద్ బ్రాంచ్‌లలో బీడీ కార్మికుల కొత్త కూలీ రేట్లు 1000 బీడీలకు 400 రూపాయలు పెంచాలని డిమాండ్ తో వందలాది మందితో కార్మిక గర్జన మార్చి 12న చిన్నచింతకుంటలో నిర్వహిస్తున్నాం.దీనికి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ బీడీ కార్మికుల వేతనాల పెంపు కోసం,హక్కుల సాధన కోసం,బీడీ యాజమాన్యాల దోపిడికి వ్యతిరేకంగా గత 45 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లాలో మన యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాడిన చరిత్ర తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ దే అన్నారు.బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రతి ఒక్కరికి జీవన భృతి 4000/- రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పొగాకుపై సెంట్రల్ గవర్నమెంట్ టాక్స్ తగ్గించాలని డిమాండ్ చేశారు.పిఎఫ్ లో తప్పులు సరి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం సరళమైన విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు.చిన్నచింతకుంటకు అధిక సంఖ్యలో కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, కిష్టమ్మ, రమీజా, భాగ్య, సుల్తానా, సమీర్, చెన్నప్ప, మన్యం, మన్నెమ్మ, భారతమ్మ, బాలయ్య, శీను, లక్ష్మి, లూర్థ్,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా విద్యా రంగంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని ట్రస్ట్ సమకూర్చిన పరీక్షల సామాగ్రితో క్రమశిక్షణ సమయపాలన పాటిస్తూ పదవతరగతిలో మంచిఫలితాలు సాధించాలని మద్దులపాడు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్మెత్స భీమరాజు విద్యార్థులను కోరారు.



శుక్రవారం నాడు మద్దులపాడు ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో భీమరాజు మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ మన అభ్యర్థన మేరకు పదవతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేయటం మన పాఠశాలకు గర్వకారణం అన్నారు. విద్యార్థులు ఖమ్మం జిల్లా చరిత్ర పుటల్లో మద్దులపాడు గ్రామాన్ని నిలిపి పోయేలా చేయాలని కోరారు. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన సమావేశంలో మధిర ఏయంసి ఉపఛైర్మన్ సాబిరాబేగం అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ నెల్లూరి నాగమణి మాజీ సర్పంచులు ఎస్ నాగభూషణం వి పెద్దనాగిరెడ్డి ఎస్ వెంకటరెడ్డి గ్రామ పెద్దలు వీరాస్వామి పి ధర్మారావు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖరరావు రమాదేవి వీరయ్య సుదర్శనం కోటారెడ్డి రవి సోని రామకృష్ణ నాగూర్సాహెబ్ విద్యార్ధుల తల్లదండ్రులు పాల్గొన్నారు.

## సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు**

**భైరవునిపల్లిలో చిత్రపటానికి ఘన నివాళి**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం




హేమంతరావుతో కలిసి సీతారాములు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సీతమ్మ ప్రజాసేవలో ముందుండేవారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పార్టీ తరఫున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్ భద్రాజీ వేంకటేశ్వరరావు బాలేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి టాలెంట్ టెస్ట్ సక్సెస్

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సి టాలెంట్ టెస్ట్ కార్యక్రమం స్థానిక మద్దూరు మండలంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ పేపర్‌ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఈ టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ విద్యార్థులను చదువు,ఆటలు,పాటలు





మరియు ఇతర రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక హై స్కూల్ ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ మద్దూరు మండల అధ్యక్షుడు రియాజ్, కార్యదర్శి వెంకటేష్,ఇతర నాయకులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్‌కు సుమారు 200 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు.

## పిఆర్టిపిఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

**-పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత మహిళా ఉద్యోగులకు పిఆర్పిఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియు జిల్లా భవనంలో 7 న శనివారం రోజున ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు కో కన్వీనర్ పిల్లలమర్రి కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలకు ఆటల పోటీలు ప్రారంభిస్తున్నట్లు ఆటల పోటీలు అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకట నాగ పద్మజ హాజరవుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.




# ఈ యుద్ధం ముగిసేదెలా?

**పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి.**

దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది.తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది. ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హార్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శు



ద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే.

ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నం దున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపి స్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణు కేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయ త్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

## "పట్టా భూముల" పేరిట గోదావరిలో అక్రమ మైనింగ్

**జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అక్రమ మైనింగ్ నిలిపివేయాలని విజ్ఞప్తి**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత బ్యూరో:** మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం వద్ద గోదావరి నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగు తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టా భూముల పేరుతో నదిలోనే భారీగా ఇసుక మైనింగ్ నిర్వహిస్తున్నారని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ విమర్శించారు.శుక్రవారం స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ, ప్రస్తుతం పంటలు పండుతున్న వ్యవసాయ భూముల పేరుతో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. ఇలాంటి అనుమ తులు ఇచ్చిన రెవెన్యూ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సాంబాయిగూడెం పరిసరాల్లో ఇసుక మేటలు కూడా లేని భూములకు అనుమతులు పొంది గోదావరి నదిలో సుమారు 25 అడుగుల వరకు లోతుగా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ అక్రమ ఇసుక ర్యాంపులను వెంటనే మూసివేయాలని ఆమె



కోరారు.గోదావరిలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే జరిగిన తవ్వకాలకు కూడా జరిమానాలు విధించాలని సరోజ డిమాండ్ చేశారు. ఈ అంశంపై టీజీఎండీసీ జిల్లా అధికారులు, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, లక్కింశెట్టి హేమలత, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.



## ఐదేండ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నగరాన్ని వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్దు తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలి తెలిపారు. మహబూబ్ నగర్ నగరంలోని 31వ డివిజన్ గణేష్ నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం వివరాలను




అధికారులకు, ప్రజలకు వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహ బూబ్ నగరంలోని నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్‌లలో నగర అభి వృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు ప్రారంభమవుతాయని తెలిపారు.

నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్య మంత్రి రూ.220 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.603 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షలు అందించనున్నట్లు వెల్లడిం చారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. గణేష్ నగర్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ మేయర్ శ్రీమతి గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ శ్రీ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అమలుకు కృషి చేసిన యోధుడు మోరంపూడి పుల్లారావు

**కార్మిక పోరాటాలకు బాసటగా నిలిచిన ఎర్రజెండా బిడ్డ!**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని సత్తుపల్లి ప్రాంతంలో అమలు చేసే దానికి కృషి చేసిన యోధుడు అమరజీవి మోరంపూడి పుల్లారావు అని సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రావి వీర వెంకయ్య భవనంలో పట్టణ సీపీఎం నాయకులు రాజబాబు అధ్య క్షతన జరిగిన పుల్లారావు రెండో వర్ధంతి సభలో శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావును సైతం ప్రజలకోసం ఎదిరించిన ధీరుడు మోరంపూడిఅనికొనియాడారు.అనంతరం పాల్గొన్న సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరశీపూడి పాండురంగారావు,జాజిరి శ్రీనివాస్, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావులు పోమాట్లాడుతూ హమాలీ,లారీ తదితర రంగాల కార్మికుల హక్కుల పోరాటాలకు బాసటగా నిలిచిన దుర్యోధనుడు సత్తుపల్లి పట్టణంలో పార్టీని నిర్మించడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తుల్లో మోరంపూడి ఒకరు అన్నారు. ఆయన ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు




అన్నారు.ముందుగా పుల్లారావు చిత్రపటానికి సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నేత బండి రఘుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నేత ,చెరుకు కుమారి, పుల్లారావు గారు సతీమణి భారతి, మరియు వారి కుటుంబ సభ్యులు పుష్పవల్లి బసవమ్మ, చావా రమేష్,బడే మియా, మోరంపూడి వెంకట్రావు ఓలేటి శ్రీహరి,వలీ,గుదే రాము,సైధా, వెంకటేశ్వరరావు, జిలానీ,ఆఫీస్ కార్యదర్శి చప్పిడి భాస్కర్,సింగరేణి యూనియన్ నేత రమణ, సూర్యనారాయణ, పాకలపాటి మల్లికార్జున్, సనంద రావు, లక్ష్మణ్, కండే రాము, రాంబాబు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పారిశుద్ధ్య పది రోజులు విజయవంతం

**గ్రామంలో మార్నింగ్ వాక్**

**పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన**

**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**

ప్రజాపాలన పారిశుధ్య పది రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలోని 2,3 వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. గ్రామంలో పరిశుభ్రతను పెంపొందించడం, పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ




సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్వేత శివ కుమార్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్,వార్డు సభ్యులు వెంకటేశ్వరమ్మ,మనోహర్, బాలరాజు,రాజు కుమార్, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామంలో పారిశుధ్యాన్ని కాపాడేందుకు అందరూ సహకరించాలని అధికారులు కోరారు.

## పేదల పాలిట ఆపద్బాంధవుడు ఎడ్ల మహేందర్ రెడ్డి

**వెల్లంకి సర్పంచ్ శ్రీమతి ఇడెం రాధా శ్రీనివాస్**

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**
పేదల పాలిట ఆపద్బాంధవుడు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మన గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అని వెల్లంకి సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు ఎడ్ల మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామానికి బహుమతిగా గ్రామపంచాయతీ వద్ద 65 వేల రూపాయల తన సొంత నిధులతో నీటి శుద్ధి యంత్రం మరియు శీతలీకరణ యంత్రాన్ని (వాటర్ ఫిల్టర్ & వాటర్ కూలర్) సర్పంచ్



ఇడెం రాధా శ్రీనివాస్ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతుల చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఇంటి వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి మరింత సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని రాజకీయాలకతీతంగా పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఇస్తూ అండగా ఉంటానని సేవ చేయడానికి పదవులు



అవసరం లేదని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఈడెం రాధ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆదర్శంగా వారి సలహా సూచనలు తీసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్ వార్డు సభ్యులు నరేష్,శాంతి, లింగయ్య, మల్లమ్మ, జగన్, భాగ్యలక్ష్మి, ఉమా, మరియు బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, యువ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్ , తలారి నరసింహ, పాశం సతీష్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మహేందర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



## మందమర్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** మందమర్రి సి.ఈ.ఆర్ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి, రాధాకృష్ణ హాజరై మహిళలందరికీ ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళల కోసం బాంబ్ ఇన్ బ్లాస్ట్, త్రో బాల్, గ్రూప్ డాన్స్, స్కిట్ వంటి పలు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మందమర్రి ఏరియాకు చెందిన సుమారు 200 మంది మహిళలు, ముఖ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో గెలుపొందిన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్, సేవాసమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఆర్. సత్యనారాయణ (సీనియర్ పిఓ), మహిళా ఉద్యోగులు, చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు, సేవా సభ్యులు పాల్గొన్నారు.















# అతివలకు అందలం

- మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి
- జిల్లా ఎస్పీ డా. వినీత్ ఐపీఎస్
- మహిళ సాధికారతకు విద్యే మూలం
- మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిల గార్డెన్‌లో (ఆపరేషన్ మెస్సి ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ హాజరై మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు,నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నుండి బయటపడిన మహిళలు,వారి పిల్లలు,బీద మరియు మధ్యతరగతి మహిళలు,ఒంటరి మహిళలు,తల్లిదండ్రులు లేని విద్యార్థులు వారికి స్వయం ఉపాధి పొందడం కోసం సహాయంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 సెంటర్లలో కుట్టు మిషన్ మరియు బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ పొందిన సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయగా, 30 మంది ఒకేషనల్ కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.

అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న మహిళల్లో కొందరు గతంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు,వార్డ్ మెంబర్లుగా ఎన్నికై విజయం సాధించిన వారికి ఎస్పీ ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని తెలిపారు.ప్రపంచంలో పురుషులు ఎంతమంది ఉన్నారో దాదాపు అంతే సంఖ్యలో మహిళలు ఉన్నారని,అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఎదగాలని సూచించారు.

మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే చదువు అత్యంత ముఖ్యమని,ప్రతి మహిళ చదువుకుంటే వారి కుటుంబం మాత్రమే కాకుండా తరతరాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, గ్రామాల్లోని కుటుంబాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి పతి గౌడ్, అడిషనల్ పిపి సురేష్,ఓఎంఐఎఫ్ స్టేట్ డైరెక్టర్ డా.బెరిల్ డిసౌజా, ప్రాజెక్టు మేనేజర్ ఏంజెలా దేవస్, జిల్లా కోఆర్డినేటర్ ఆఖమ్మ, జోష్, సి డబ్ల్యు సి చైర్మన్ అశోక్ శ్యామల, యాదయ్య, కమల, సఖి సెంటర్ సభ్యులు క్రాంతి, కవిత, కౌన్సిలర్ మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## వీడలేమంటూ.. వీడుకోలంటూ..

**ఘనంగా వీడ్కోలు సమావేశం**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు 2025-26 విద్యాసంవత్సరం నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలని ఉన్నత పౌరులు అనగానే డబ్బో, హోదానో కాకుండా జీవితంలో సమాజంలో తోటి వ్యక్తులకు సహాయ సహకారాలు అందిస్తూ అందరిచేత మంచనిపించుకుంటూ బ్రతికే వ్యక్తి, నైతిక విలువలను పాటిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తూ, కొవ్వొత్తి లా తను వెలుగుతూ పదిమందికి వెలుగునిస్తున్నట్లుగా ఇతరులకు ఉపయోగపడే వ్యక్తి సమాజ చైతన్యానికి స్ఫూర్తి నింపుతాడని, అందుకోసమే విద్యార్థులు భవిష్యత్తులో కొవ్వొత్తిలాగా వెలుగుతూ సమాజ చైతన్యానికి ప్రయత్నం చేస్తూ మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జల్ రామ్, చంద్రకళ, రవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పరిశ్రమకు బడ్జెట్‌లో 5 వేల కోట్లు కేటాయించాలి

**తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** మత్స్య పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యకారుల సంక్షేమం కోసం 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అలాగే గత 12 సంవత్సరాలలో మరణించిన 986 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన సుమారు 50 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియోను కూడా ఈ బడ్జెట్‌లోనే కేటాయించాలని కోరింది. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నారాయణపేట జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనేయులు మాగనూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ డిమాండ్ల సాధన కోసం మార్చి 09న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిరాహార దీక్షలు చేపట్టాలని సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం, మార్చి 17న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మత్స్యకారులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## దొరకుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**గ్రామ సర్పంచి పాలకి సురేష్**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** దొరకుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ పాలకు సురేష్ అన్నారు శుక్రవారం దొరకుంట గ్రామంలో నూతనంగా శాంక్షన్ అయినా స్త్రీశక్తి భవనానికి ఆయన భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా నెమలిపురి సిసి. రోడ్ కు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పాలకి సురేష్ మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి కుమార్ రెడ్డి




సహకారంతో దొరకుంట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వారి ఆశీర్వాదంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తిపాక రమాదేవి మహిళా సంఘాల అధ్యక్షులు నీలవేణి,ఫాతిమా గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ కస్పరాజు ఉపేంద్ర షేక్ హమీనా దాసరిఉమా పత్తిపాక రాము ,శీలం నాగమణి వనపర్తి పిచ్చయ్య కన్నె రామకృష్ణ ,పాలడుగు జాన్ కొనపర్తి తిరుమల చారి మరియు కాంగ్రెస్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు అధ్యక్షులుపత్తిపాక వెంకటేశ్వర్లు,ఒగ్గు నాగేంద్రబాబు సుంకర మల్లేష్ సొండు,ఈమని పిచ్చిరెడ్డి పత్తిపాక రామ్మూర్తి పత్తిపాక రమేష్ వీరస్వామి శీలం బజార్ దాసరి వీరబాబు నోముల బాలకృష్ణ గ్రామంలోని పెద్దలు, సంభావన సంఘలీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్లేడతో భార్యపై భర్త దాడి..

**తీవ్ర గాయాలపాలైన భార్య..**

**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైనం..**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో ఘటన.. బ్లేడుతో భార్యపై భర్త దాడి చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గంగన్నగూడ గ్రామంలో చోటుచేసుకుంది అదే గ్రామానికి చెందిన పసుల అమృత పై భర్త యాదయ్య బ్లేడుతో చేతులపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.

## శిక్షణ పేరుతో కమిషన్ కట్...?

**సంగారెడ్డి ఆర్ఎస్ఈటిఐలో ఆర్థిక అవకతవకలు**

**మహిళల పట్ల అనుచిత ప్రవర్తన ఆరోపణలు**





**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లాలో గ్రామీణ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నడుస్తున్న ఎస్బిఐ (ఆర్ఎస్ఈటిఐ) రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సంగారెడ్డి కేంద్రంపై తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, బ్యాచ్‌ల వారీగా క్యాటరింగ్ బిల్లుల నుంచి కొంత మొత్తం తిరిగి వసూలు చేసినట్లు డిజిటల్ ఆధారాలు బయటపడినట్లు సమాచారం. డిజిటల్ ఆధారాలు ఏమంటున్నాయి..? ఇటీవల నారాయణఖేడ్‌లో జరిగిన ఒక శిక్షణ బ్యాచ్‌కు సంబంధించిన క్యాటరింగ్ బిల్లులో మొత్తం చెల్లింపు రూ.87,215 కాగా, అందులో రూ.14,638 మొత్తాన్ని తిరిగి సంబంధిత కోఆర్డినేటర్ కుటుంబ సభ్యుడి ఖాతాకు మళ్లించినట్లు లావాదేవీ రికార్డులు ఉన్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదు అనంతరం ఆ మొత్తం డిజిటల్ పేమెంట్ ద్వారా తిరిగి చెల్లించి, ఇకపై ఇలాంటి ఘటన జరగదు, ఇది పొరపాటు అని లిఖితపూర్వకంగా అంగీకరించిన పత్రం కూడా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.ఇది ఒకే ఘటననా..? లేక ప్రతి బ్యాచ్‌లో ఇదే విధానం అమలవుతోందా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీచింగ్ స్టాఫ్‌పై ఒత్తిడి, మహిళల పట్ల అనుచిత ప్రవర్తన...? శిక్షణకు వచ్చే టీచింగ్ స్టాఫ్‌పై దురుసుగా ప్రవర్తించడం, ఎదిరిస్తే తదుపరి బ్యాచ్‌లలో అవకాశాలు ఇవ్వకపోవడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనలపై కూడా అంతర్గతంగా చర్చ జరుగుతోందని సమాచారం.ఈ అంశాలు నిజమైతే, ఇది కేవలం ఆర్థిక అవకతవక కాకుండా పని వాతావరణాన్ని దెబ్బతీసే తీవ్రమైన వ్యవహారం అవుతుంది.పర్యవేక్షణ లోపమా..? ఆర్ఎస్ఈటిఐ వంటి సంస్థలు జిల్లా స్థాయిలో పర్యవేక్షణలో నడుస్తాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. అలాంటి వ్యవస్థలో చిన్నచిన్న లోపాలే పెద్ద వివాదాలకు దారితీయవచ్చు. పర్యవేక్షణ లోపం వల్లే కొందరు వ్యక్తులు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్థ మూతపడితే నష్టం ఎవరికి..? ఈ ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతింటే, చివరకు నష్టపోయేది నిరుద్యోగ యువతే. ఉచిత శిక్షణ, వసతి, స్వయం ఉపాధి మార్గదర్శకత్వం అందించే వేదిక బలహీనపడితే గ్రామీణ యువతకు అవకాశాలు తగ్గిపోతాయి.అందుకే ఈ వ్యవహారంపై తక్షణం పారదర్శక విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సమగ్ర దర్యాప్తు అవసరం బ్యాచ్‌ల వారీగా ఖర్చుల అడిట్ కేటరింగ్ బిల్లుల సమీక్ష టీచింగ్ స్టాఫ్ ఫిర్యాదుల విచారణ మహిళా సిబ్బంది భద్రతపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





## పేదలకు మెరుగైన వైద్యం

**- కలెక్టర్ చంద్ర శేఖర్**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** ప్రజా ప్రతినిధులు, అధికారులందరి సమన్వయం, సహకారంతో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ,99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు.

పేదవారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్, ఓబీజీ, ఆర్తో ,ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, మందులు, తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పీహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్నిపీహెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు.

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అంతేకాక ఫైళ్ల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆప్తమాలజీ, ఆర్తో, డెంటల్, ఇతర కౌంటర్ల తోపాటు, రిజిస్ట్రేషన్ కౌంటర్ ను పరిశీలించి రోగులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలను విని తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి డాక్టర్లను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,లైన్ వాడ యూపీహెచ్ సి డాక్టర్ ఇఫ్టేయార్, లైన్ వాడ కార్పొరేటర్ మహమ్మద్ ఖాజా సమయుద్దిన్ నదీమ్, డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రమైన నీటిని అందించేందుకు చర్యలు

**- సర్పంచ్ దున్నా శ్రీనివాస్**





**నడిగూడెం, అక్షిత న్యూస్:** విలేజ్ వాటర్ చెకింగ్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న బోరు వాటర్ ను వాటర్ చెకింగ్ ఆఫీసర్ బాలకృష్ణతో కలిసి గ్రామ సర్పంచి దున్న శ్రీనివాసులు చెకింగ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ నీటిలో 0.2 పీ పీ ఏం గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా, గ్రామపంచాయతీ సిబ్బంది షేక్ సుభాని, వెంకన్న, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అవగాహన సదస్సు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారీ వెల్లడించారు. రంగారెడ్డి కలెక్టరేట్‌లో జరిగిన ఈ అవగాహన సదస్సుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారుప్రజల సమస్యలను పరిష్కరించేందుకు 99 రోజుల పాటు ఈ 'ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా సాగనుంది.రేషన్ కార్డులు, ఇళ్లు లేని నిరుపేదల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నేతలు ఆదేశించారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీల అమలు కోసం జిల్లాలోని 4 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించారు. అనంతగిరి ఈకో పార్క్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలోని 106 గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తామన్నారు.

గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని, ఇళ్ల నిర్మాణాలకు సకాలంలో చెల్లింపులు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని స్పీకర్ కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సంక్షేమమే నా లక్ష్యం

**దేవల్ తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వన్నోజు సత్యం**

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం లో రాష్ట్ర పర్యాటక పురవాస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో గ్రామ సంక్షేమమే నా మొదటి లక్ష్యం అని దేవల్ తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వన్నోజు సత్యం అన్నారు.గ్రామాలలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖలను బలోపేతం చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం



వ్యవసాయ శాఖకు అనుసంధానంగా గ్రామ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటిలో భాగంగా మన గ్రామం నుండి బిజినపల్లి రమేష్ ని గ్రామ వాలంటరీగా నియమించడం జరిగిందన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ సత్యం, గ్రామ వార్డు మెంబర్లు కొనమోని ఎల్లాస్వామి భాగి చంద్రశేఖర్ కేశంపేట గౌతమి గారు ఫీల్డ్ లో ఉన్న గ్రామ వాలంటరు రమేష్ ను సందర్శించి ఏ విధంగా పనిచేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడే పని చేస్తున్న కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ ను సందర్శించి కొన్ని రోజుల నుండి ఎండలు బాగా ముదిరినవి కాబట్టి తగు సూచనలు సలహాలు ఇస్తూ,వారికి తగిన వసతులు కల్పించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే ప్రభుత్వమని అన్ని వర్గాలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటరీగా నియమితులైన బిజినపల్లి రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటరీ గా నీయమ్మితులైన బిజినపల్లి రమేష్ మాట్లాడుతూ నావీన నమ్మకం ఉంచి నన్ను నియమించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ వన్నోజ్ సత్యనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బొల్లె విష్ణు, బొల్లె పెద్ద నిరంజన్,పిల్లి వెంకటేష్,కేశంపేట స్వామి బొల్లె నాగయ్య, బిజీనాపల్లి గోవర్ధన్, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులు ప్రారంభం


**నడిగూడెం, అక్షిత న్యూస్:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్‌తో గ్రామ సర్పంచి దున్న శ్రీనివాసులు ప్రారంభించారు.



ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో గ్రామాలలో కార్యక్రమాలు చేపడుతూ, మౌలిక సౌకర్యాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో విడతల వారీగా విద్య, వైద్యము,ఆరోగ్యము, రోడ్డు భద్రత,సంక్షేమ పథకాలు వ్యవసాయంతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల వరకు ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సూపర్డెంట్ ఇమామ్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి మండల పరిషత్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిడియూ -జికేవై - రిటైల్ సేల్స్ అసిస్టెంట్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**-ఖమ్మం మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత**



**ఖమ్మం /అక్షిత బ్యూరో:** దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)టేకులపల్లి ఖమ్మం నందు నిరుపేద అనాధ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వివిధ కోర్సుల యందు శిక్షణ ఇవ్వబడును. ఇందులో భాగంగా నూతనంగా రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంబించ బడుతున్నట్లు మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియపరిచారు.రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ అనేది దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన కింద ఒక నైపుణ్య శిక్షణ. ఇది గ్రామీణ యువతను రిటైల్ రంగంలో అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి రూపొందించబడింది.ఈ శిక్షణ పూర్తిగా ఉచితం. 100% ఉద్యోగ నియామక మద్దతును అందించడంపై దృష్టి పెడుతుంది మరియు సాఫ్ట్ స్కిల్స్ ఐటి మరియు ఆంగ్లంలో శిక్షణను కలిగి ఉంటుంది.

### అర్హతా వివరాలు

10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి.18 – 35 సంవత్సరముల వయస్సు కలిగిన వారై ఉండాలి.3 నెలల కాల పరిమితి.ఉచిత భోజన సౌకర్యంతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పించబడును.ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళలు ఇట్టి అవకాశమును సద్వినియోగించుకోగలరు.దరఖాస్తుతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ ఆధార్ కార్డు 10వ తరగతి మర్క్స్ మెమో మరియు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు జిరాక్సులు జతపరచవలెను. శిక్షణానంతరము ప్రభుత్వామోదితమైన సర్టిఫికెట్ ఇవ్వబడును దరఖాస్తులు ఇవ్వవలసిన వారు మరియు ఇతర వివరములకు కార్యాలయ పనిదినములో ఉ॥ 10.30 నుండి సా॥ 5.00 లోపు మహిళా ప్రాంగణం ఆఫీసు నందు సంప్రదించగలరు. లేదా ఫోన్ నెంబర్ 7660022512, 7660022513 నందు సంప్రదించగలరు.

## ప్రతిష్టాత్మకంగా ప్రగతి ప్రణాళిక

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ కోరారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్



చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శీరీష నవీన్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ లతో వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ఆదేశించిన ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. అదేవిధంగా కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలి

**62 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్**

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62వ డివిజనులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా" 99 రోజుల కార్యక్రమము ప్రారంభం విష్ణుపురి కాలనీలో



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రవీందర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఈ ప్రణాళికలో జరిగే అన్ని కార్యక్రమాలకు తప్పనిసరిగా మున్సిపల్ కార్మికులు, అధికారులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి పటిష్టంగా అమలు చేసి విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, జవాన్లు వెంకటయ్య, రాజా వర్ధన్, భాస్కర్, మున్సిపల్ శానిటేషన్ కార్మికులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తొద్దు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పబ్లిక్ హెల్త్, రోడ్డు మరియు భవనాల శాఖ, భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**
వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. శుక్రవారం గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడైనా సరే పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. అమృత్ స్కీమ్ లో భాగంగా చేపడుతున్న ట్యాంక్‌ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా మిగిలిన పైప్ లైన్ కనెక్షన్‌తో పాటు ట్యాప్ కనెక్షన్లు కూడా త్వరగా ఇవ్వాలని కోరారు. షాద్ నగర్ పట్టణంలో పైప్ లైన్ తవ్వకాలు, కేబుల్ లైన్ తవ్వకాలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అనుమతులతో జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కవిత, రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్, అబ్దుల్ బారి, అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ డిఇ నరేష్, పబ్లిక్ హెల్త్ డిఇ సాజిద్ ,ఇలియాస్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక

**కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీకారం**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 6 నుండి ప్రారంభమై జూన్ 12 వరకు 99 రోజుల పాటు అమలు చేయనున్న కార్యక్రమాన్ని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జునరెడ్డి, నోడల్ అధికారి పి. నాగరాజు ప్రారంభించారు.




ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ మొదటి పది రోజుల పాటు నేటి నుండి 15 వరకు ప్రణాళికను తయారు చేసుకొని, కమిటీల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్థామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విధానాలు ప్రజలకు చేరువ కావడంతో పాటు కళాశాలలు, విద్యాసంస్థల్లో సేవలను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, శుభ్రతా కార్యక్రమాలను నిర్వహించడం, పెండింగ్ ఫైల్స్, పరిపాలనా పనులను త్వరగా పూర్తి చేయడం, కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ఆవరణను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీనివారావు, స్వప్న , ఎన్సిసి సిటిఒ. నరేష్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రగతి ప్రణాళిక

**రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మంత్రి జూపల్లి, ఆదిలాబాద్ కలెక్టరేట్ నుంచి, ఎంపీ గోడం నగేష్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో మెరుగ్గా అందాలన్న ఉద్దేశ్యంతో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు, అన్ని శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పరిశుధ్య పనులు చేపట్టాలని వివరించారు. పెండింగ్ లో ఉన్న ఫైల్స్ లను పరిష్కరించాలని పేర్కొన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాల్లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన పనులన్నీ ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యారోగ్య కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన, అరైవ్ అలైవ్ కార్యక్రమం, తదితర కార్యక్రమాలన్నీ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సంయుక్త భాగస్వామ్యంతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, నిర్మల్, భైంసా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**
దామరచర్ల ఐసీడిఎస్ ప్రాజెక్టు పరిధి వేములపల్లి మండలంలో సీడీపీఓ ఎన్.చంద్రకళ ఆదేశానుసారం వేములపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల బాలికలకు సూపర్వైజర్ పరిమి రజిని సర్పంచ్ పుట్టల సందీప్ మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగరాదని బాల్యవివాహాలు జరిగినచో చట్టరీత్యా కేసు నమోదు అవుతుందని అందుకు చేసిన వారికి శిక్ష పడుతుందని జరిమానా విధిస్తారని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన 1098కు 100కు కాల్ చేసి తెలపాలన్నారు. బాగా చదువుకొని పిల్లలు ఒక స్థాయిలో నిలబడిన తర్వాత అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తరువాత అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరువాత పెళ్లిళ్లు చేసుకోవాలన్నారు. తదుపరి బాల్యవివాహాలు వల్ల కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీ నిర్వహించి గెలుపొందిన నలుగురు పిల్లలకు సర్పంచ్ తో బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, సర్పంచ్ పుట్టల సందీప్, ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య, హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్స్ జయమ్మ, రజిత శశికళ, బాలబాలికలు పాల్గొన్నారు.



## క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ చౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతి ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి, రాబోయే 10 రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పారిశుధ్య పనులు, చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, కాల్వల శుభ్రత, రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు, ఫాగింగ్ నిర్వహణ, బోర్‌వెల్ మరమ్మత్తులు, కార్యాలయ ఫైళ్ల క్లియరెన్స్ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం వార్డు నెం.05లో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమానికి కార్యాలయానికి కేటాయించిన ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ సాయి కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, పట్టణ ప్రజలు, మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కంచరోని చెరువు భూముల ఆక్రమణలు తొలగించిన అధికారులు

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ పట్టణ మండలం కంచరోని చెరువు శిఖం భూముల ఆక్రమణలు అధికారులు తొలగించారు. చెరువు



శిఖం భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు ప్లాట్‌లు ఏర్పాటు చేసి విక్రయించే ప్రయతం చేయగా, సమాచారం అందుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆ ప్రదేశానికి వెళ్లి ఆక్రమణలు తొలగించారు. అక్కడ వేసిన మొరం తీసివేశారు.

## మార్చాలలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ముఖ్యఅతిథి డిప్యూటీ సీఈవో ఎన్ వెంకట్ రాములు**

**కల్వకుర్తి అక్షిత న్యూస్:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామపంచాయతీ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఈవో,ఎన్ ,వెంకట్ రాములు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గురించి గ్రామస్థాయిలో ఏ విధంగా అభివృద్ధి – సంక్షేమం,





విద్య ,వైద్య, నీటి ,పారిశుద్ధ్యం, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల తాత్కాలిక మరమ్మతుల గురించి ఎలా చేయాలి అనే విషయంలో ఈ మీటింగ్ లో వివరించడం జరిగింది, అదేవిధంగా తదనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేసి ,వారి తరగతి గదిలో విద్యార్థులకు జరగబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరడం జరిగింది ,అదేవిధంగా ఎంపీడీవో నుంచి డిప్యూటీ సీఈఓ గా ఎన్నికైన వెంకట్ రాములుని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బండపల్లి రమేష్ సార్, ఉప సర్పంచ్ నిజాముద్దీన్ ,వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, మాయని వసంతరాజశేఖర్, పర్వత్ రెడ్డి, సికిందర్, యాదయ్య, మేకల బాలరాజ్, పల్స అనురాధ జంగయ్య, మరియు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు , ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, రేషన్ డీలర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధి జగ్గన్ గూడలోని ది హోమ్ ఫర్ డిసేబుల్ అనాధ ఆశ్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అయ్యప్ప భక్తులు ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ పిఆర్ఓ రాయబారపు రవి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం గురుస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల గురవయ్య, రాష్ట్ర జోనల్ సెక్రెటరీ జాప మల్లేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దుర్గాపతి మధు, మేడ్చల్ జిల్లా సెక్రెటరీ సామల బుచ్చిరెడ్డి, పరమేష్ యాదవ్, వట్టెల సాయికుమార్, ఏబిఏపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY
శనివారం 7, మార్చి 2026 www.aakshitha.com




## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్: అక్షిత బ్యూరో:**
వికారాబాద్ పట్టణ పరిధి గంగారం లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ విధానం, శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ మరియు పారిశుధ్య చర్యలపై అధికారులతో మాట్లాడారు.
డంపింగ్ యార్డ్‌లో చెత్తను సక్రమంగా వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి రీసైక్లింగ్ చర్యలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, దుర్వాసన మరియు కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పట్టణం లో 28 వ వార్డ్ ను సందర్శించి వార్డ్ సమస్య ల పై ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెహికిల్ తిరిగి 100% తడి, పొడి చెత్త సేకరణ జరగాలని, వెహికిల్ లో జియో ట్యాగింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై 99 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు

**- అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**


**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**
ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందించడం కోసమే 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు–పట్టణ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ కంఠం శిరీష



కృష్ణ రెడ్డి శ్రమదానం, ప్రతిజ్ఞచేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది సహకారం తో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి అలియాబాద్ మున్సిపాలిటీని ముందు వరసలో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్ పర్సన్ కన్ రెడ్డి మాలతి, వార్డు కౌన్సిల్లర్లు గాదె వెంకటేష్, గూదె వెంకటేష్, కైరా గణేశ్, ముద్దమ్ సుధాకర్ రెడ్డి, కోదూరి మౌనిక, సరసం వనజ, జస్వంత్ రెడ్డి, అప్పవత్ వెంకటేష్, ఏఈఈ సనా షాహీన్, ఇంచార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, నాయకులు కంఠం కృష్ణ రెడ్డి, కోదూరి దినేష్, తూము శ్యామ్, మహిళా సంఘాలు, మున్సిపాలిటీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు

**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**
మియాపూర్ నివాసి మద్దూరి గంగాధర శాస్త్రి రమాదేవి ల కుమార్తె సహిత్య వర్షిణి వివాహం శ్రీనివాస రాఘవతో బ్రహ్మారాంబ మల్లికార్జున కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ శుభ వేడుకకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్



జగ్గదీశ్వర్ గౌడ్ , కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ , శ్రీ జి.వి. రావు, అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నాయకులు నూతన దంపతులు శ్రీనివాస రాఘవ ,సహిత్య వర్షిణి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట ప్రసాద్ , బాబ్జీ , సత్యనారాయణ , ప్రేమ్‌చంద్, సుధీర్, నాని, శరత్, వంశీ, రత్నాచారి తదితరులు పాల్గొని నూతన దంపతులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

## బడంపేట్ మాజీ మేయర్ చిగురిత పారిజాత నరసింహారెడ్డికి శుభలేఖను అందజేసిన కాకి ఈశ్వర్

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజక వర్గం బడంగ్పేట్ మాజీ మేయర్ కి పెండ్లి పత్రిక ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహము కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ యువ నాయకులు ముచ్చింతల శీను వివాహానికి



ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా ముచ్చింతల శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి

- మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి
- మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి
- సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి
- పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం
- 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు






**ఖమ్మం/అక్షిత బ్యూరో :**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఎమ్మెల్సీ తాతా మధు ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు జారే ఆది నారాయణ మాలోతు రాందాస్ నాయక్ తెల్లం వెంకట్రావు కోరం కనకయ్య అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించక పోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.

రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు.గతంలో మధ్యవర్తులు లబ్దిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని నేడు అటువంటి లబ్దిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోతులు కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు ప్రజాప్రతి నిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్ లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని వీరు ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, భద్రాచలం ఐటిడిఎ పీవో బి. రాహుల్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ జెడ్పీ సిఈఓ దీక్షా రైనా వివిధ శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు మునిసిపల్ చైర్ పర్సన్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక

**99 రోజుల కార్యచరణ ప్రణాళిక**

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:**
కొల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణ, ప్రజాస్వామ్య కార్యక్రమాన్ని కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా, 19వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాటమోని లహరి వేణుగోపాల్, పట్టణ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగాకొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారంతో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని19వ వార్డులో నిర్వహించడం జరిగిందన్నారు. కొల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం



99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారంతో మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 వార్డుల కౌన్సిలర్ల సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీని జిల్లాల్లోనే అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 19వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కాటమోని లహరి



వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారం మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ సహాయ సహకారంతో 19వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని 19వ వార్డ్ కౌన్సిలర్ కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు పసుల సుజాత సతీష్, అన్వర్పాషా, బోరెల్లి మహేష్, మానపాడు నరసింహ, పెబ్బేటి శేఖర్, కర్నే శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్, ఇటికల వెంకటేష్ యాదవ్, లగసాని ప్రవీణ్ కుమార్ గౌడ్, కడప ప్రకాష్, రమేష్ ముదిరాజ్, టైలర్ మధు, దివాకర్ సింగ్ ఠాకూర్, నాగరాజ్ యాదవ్ పాల్గొన్నారు.

# జిల్లాల్లో రహదారులకు మహర్దశ

- రూ.130 కోట్లు మంజూరుకి ప్రభుత్వ ఉత్తర్వులు
- 49 కిలో మీటర్ల సింగిల్ రహదారులకు డబుల్ రోడ్ల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
- హుజూర్ నగర్,కోదాడ నియోజక వర్గాల పరిధిలో రోడ్లకు నూతన శోభ..
- ఫలించిన మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిల కృషి

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**
సూర్యాపేట జిల్లాలోని హుజుర్ నగర్,కోదాడ నియోజక వర్గాల రహదారులకు మహర్దశ పట్టింది. సింగిల్ రహదారులుగా ఉన్న 49 కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్లుగా చేసేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు పట్టుబట్టి సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్ రోడ్లుగా మార్చేందుకు చేసిన కృషి ఫలించింది.ఇందుకు గాను పాలనా పరమైన అనుమతులతో పాటు ప్రభుత్వం ఏక కాలంలో మేజర్ డిస్ట్రిక్ రోడ్ ప్లాన్ (ఎండిఆర్) కింద రూ.130 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.62 కోట్లతో 26.50 కిలో మీటర్ల పొడవున డబల్ రోడ్డు మంజూరు పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.తద్వారా ఈ నియోజక వర్గంలో 15 గ్రామాలకు ప్రయాణ సౌకర్యం సులువుగా మారనుంది. కోదాడ నియోజకవర్గ పరిధిలో రూ.68 కోట్లతో 22.60 కిలో మీటర్ల పొడవున డబల్ రోడ్డు ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు లభించాయి. తద్వారా నియోజకవర్గంలోని 9 గ్రామాలకు రాక పోకలు సులువు కానున్నాయి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్ నగర్,కోదాడ నియోజకవర్గాల పరిధి లోని సుమారు 49.10 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ ప్లాన్ (ఎండిఆర్) నిధుల ద్వారా రూ.130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుండి మార్చి 5 న ఉత్తర్వులు జారీ చేసింది.హుజూర్ నగర్ నియోజకవర్గంలో రూ.32 కోట్లతో చింతలపాలెం నుండి కిస్టాపురం వరకు 9.20 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో చింతలపాలెం, శోభనాద్రిగూడెం,అడ్లూరు, తమ్మారం,కొత్తూరు,కిస్టాపురం గ్రామ ప్రజలకు లబ్ది చేకూరుతుంది.అదే విధంగా రామలక్ష్మీపురం నుండి హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వరకు 3.80 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు.దీనితో రామలక్ష్మీపురం,యర్రారం, హుజూర్ నగర్ ప్రజలకు లబ్ది చేకూరుతుంది.రూ.30 కోట్లతో అమరవరం నుండి కొత్త తండ వరకు 5.50 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో అమరవరం, అంజలిపురం తండ,కొత్తతండ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. గుడుగుంట్లపాలెం నుండి ఎల్లాపురం వరకు 8.00 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు.దీనితో గుడుగుంట్ల పాలెం,ముసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.కోదాడ



నియోజకవర్గం పరిధిలో రూ.30 కోట్లతో కోదాడ నుండి అనంతగిరి వరకు 6.60 కిలో మీటర్ల మేర ఏడు మీటర్ల నుండి పది మీటర్ల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయనున్నారు.దీనితో కోదాడ, ఖానాపురం,అనంతగిరి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. రూ.24 కోట్లతో ఎన్ హెచ్ 9 నుండి నేలమర్రి వరకు 10.00 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు.దీనితో తాడ్వాయి తండ,తాడ్వాయి, వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.రూ.14 కోట్లతో కాపుగల్లు నుండి దోరకుంట వరకు 6.00 కిలో మీటర్ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు.దీనితో కాపుగల్లు,దోరకుంట ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబందిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.

# వైద్య, విద్య అభివృద్ధి కొరకు సకల సదుపాయాలు కల్పిస్తాం

**పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలలలో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట ప్రాంతంలో గల ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన బస్సులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు రేఖ, జగతీ దేవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. నిధుల నుండి 2 బస్సులు, డి. ఎం. ఎఫ్. టి. నిధుల నుండి 1 బస్సు మొత్తం 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చి వైద్య విద్య అభ్యసిస్తున్నారని, వైద్య విద్య అనేది ప్రత్యేకమైనదని తెలిపారు. చదువుకోవడం అనేది ప్రతి ఒక్కరి హక్కు అని, ఉన్నత చదువులు అభ్యసించి ఆదర్శంగా నిలవాలని, ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవ అందించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.

గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం, బెల్లంపల్లి, రేచిని ఇతర ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి కొరకు అనుమతులు పొంది పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు నిలుపడం ద్వారా రైల్వే శాఖకు ఈ ప్రాంతం నుండి అధిక ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని పటిష్టపరిచి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులు ఏకాగ్రతతో, చిత్తశు




ద్ధితో చదివి దేశంలో మంచిర్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని, ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతాయని, తద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థుల కొరకు త్వరలోనే స్పోర్ట్స్ కిట్లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల కొరకు నూతన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1 వేయి మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని తెలిపారు. వైద్య విద్య కొరకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్, మెటీరియల్, ఫ్యాకల్టీ



ఇతర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన బస్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇటీవల వరుసగా జరిగిన పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల కారణంగా ఆలస్యం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య విద్య ఎంతో ఖర్చుతో కూడుకుందని, అర్హత గల విద్యార్థులకు ప్రభుత్వం విద్య అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య విద్యను పూర్తి చేసి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల హెచ్ ఓ డి శ్రీకాంత్, ఎ. డి. తులసీదేవి, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY




## మహేశ్వరం సిఐ ఎస్ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన ఎర్ర చంద్రమోహన్

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సీఐ ఎస్ రాఘవేందర్ రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనసంపల్లి వెంకటేష్ గౌడ్, వినయ్ కార్తీక్ మణికంఠ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నీటి కాసులు వ్యాధి పట్ల అవగాహన అవసరం

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ప్రజలకు నీటి కాసుల వ్యాధి పై అవగాహన అవసరమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పద్మలత అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ



ఆసుపత్రిలో నీటి కాసులు అవగాహన కార్యక్రమంను ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
నీటి కాసులు వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం,
ప్రారంభ దశలో లక్షణాలను గుర్తించేందుకు ప్రోత్సహించడం,
కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన జాగ్రత్తల గురించి తెలియజేయడం.. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించడం ద్వారా ఈ వ్యాధి వల్ల కలిగే శాశ్వత దృష్టి లోపాన్ని నివారించడం లక్ష్యంగా ప్రజలకు నీటి కాసులు వ్యాధి లక్షణాలు, ప్రమాద కారకాలు మరియు నివారణ పద్ధతుల గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు కంటి ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సందేశం అందించారు.

ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## రామప్రభు ఆధ్వర్యంలో నీలిమా హైట్స్‌లో మహిళా దినోత్సవ వేడుకలు..

**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** మియాపూర్ 240 డివిజన్, ప్రగతి నగర్ లోని నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమం ప్రముఖ సామాజిక సేవకుడు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అపార్ట్‌మెంట్ మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల కోసం వినోదాత్మక ఆటలు నిర్వహించారు. అందులోమ్యూజికల్ చైర్స్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,ఫిల్ ద వాటర్ బాటిల్,తగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి మహిళలను ఆనంద పరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ




ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. అలాగే మొదటి బహుమతి 5,000 రూపాయలు అలాగే రెండో బహుమతి 3,000 రూపాయల విలువచేసే గిఫ్ట్ ప్రకటించడం విశేషం.. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. వారికి గౌరవం ప్రోత్సాహం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు, నివాసితులు ఏ ఏ. ఆర్. పి. టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుమారుడి వివాహానికి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ఆహ్వానం

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి పెండ్లి పత్రిక



ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహానికి ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్ మహేశ్వరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ యూత్ అధ్యక్షులు స్వర్ణ గంటి ఆకాష్ .తదితరులు పాల్గొన్నారు.



# 31 వరకు వైద్య సేవలు

**ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక**

**మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 1రోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు**

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:**
ప్రజా ప్రతినిధులు, అధికారులందరి సమన్వయం, సహకారంతో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక,99 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణిందర్ రెడ్డి కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 31 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకరోజు ఆరు రకాల ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు గాను నిపుణులైన డాక్టర్స్ ను పిలిపించడం జరిగిందని, ముఖ్యంగా డెంటల్, ఓబీజీ, ఆర్తో ,ఆప్తమాలజీ, పీడియాట్రిషన్ డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, మందులు, తదుపరి వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రత్యేకంగా ఒక ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, దాని ఆధారంగా వైద్య సేవలు అందించడంతోపాటు, భవిష్యత్తులో కూడా వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రతిరోజు రెండు, మూడు పిహెచ్సీలను కవర్ చేస్తూ ఇలా అన్నిపీ హెచ్ సిలను కవర్ చేయడం జరుగుతుందని చెప్పారు.

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని,అంతేకాక ఫైళ్ల పరిష్కారం కూడా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమన్వయంతో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

నారాయణ పేట జిల్లాలో శుక్రవారం నుంచి 99 రోజుల పాటు 10 థీమ్స్‌పై చేపట్టే కార్యక్రమాల గురించి మంత్రికి అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఓ మొగులప్ప,డిపివో సుధాకర్ రెడ్డి, డిఇఓ గోవిందరాజులు, డీ ఏ వో జాన్ సుధాకర్, సివిల్ సప్లై అధికారులు బాల్ రాజ్, సైదులు, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల ఆత్మగౌరవ ప్రతీక

**-ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**-టీఎన్జీవోస్ మహిళా విభాగం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీన ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన గోడ పత్రిక (పోస్టర్) కరపత్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా టీఎన్జీవోస్ మహిళా విభాగం తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి చేర్చి వారి సమస్యలపై చర్చించడంతో పాటు ఒత్తిడితో కూడిన విధుల్లో ఉన్న వారికి ఆటపాటలతో ఉల్లాసాన్ని కలిగించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ వేడుకలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ టిఎన్జీఓ జిల్లా ట్రెజరర్ వల్లపు వెంకన్న కోటపాటి రుఖ్మరావు శంకర్ లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి జాయింట్ సెక్రటరీ రాధికా రెడ్డి సుబ్బమ్మ కోమలి లక్ష్మి అశ్విని లీలాకుమారి సునీత తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక అట్టహాసంగా ప్రారంభం

**99 రోజుల ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టిన అధికారులు, ప్రజా ప్రతినిధులు..**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలోని మున్సిపాలిటీల్లో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పారిశుధ్యాన్ని పెంపొందించడం, పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సంయుక్తంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం, పట్టణ అభివృద్ధిని




వేగవంతం చేయడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు.

అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పసునూరు మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

- **భావోద్వేగ వాతావరణంలో సాగిన ఫేర్ వెల్ కార్యక్రమం**
- **విద్యార్థులకు ప్రేరణత్మక సందేశాలు అందించిన ఎంఈఓ వాసం ప్రభాకర్**
- **క్రమశిక్షణతో చదివితేనే విజయాలు సాధ్యమని ఎస్సై ఎస్. చిరంజీవి**
- **పాఠశాల జీవితం భవిష్యత్తుకు బలమైన పునాది ప్రిన్సిపాల్ బల్గూరి చంద్రబాబు**




**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ లో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని ముఖ్యమైన దశను పూర్తి చేసి కొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం భావోద్వేగభరితంగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి వాసం ప్రభాకర్ మరియు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. చిరంజీవి హాజరై విద్యార్థులకు భవిష్యత్తు కోసం ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వాసం ప్రభాకర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితంలో ఇది ఒక ముఖ్యమైన మలుపు అని తెలిపారు. పాఠశాలలో గడిపిన సంవత్సరాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వంటివని తెలిపారు. విద్య అనేది కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా మంచి ఆలోచనలు, మంచి విలువలు, సమాజానికి ఉపయోగపడే లక్షణాలను పెంపొం దించే సాధనం అని అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. రాబోయే పదవ తరగతి పరీక్షలను క్రమశిక్షణతో, పట్టుదలతో ఎదుర్కొని మంచి ఫలితాలను సాధించాలని, భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు వంటి ఉన్నత స్థానాలను చేరి సమాజానికి సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నాగారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. చిరంజీవి మాట్లాడుతూ పాఠశాల జీవితం మనిషి వ్యక్తిత్వాన్ని నిర్మించే ముఖ్యమైన దశ అని అన్నారు. విద్యార్థులు మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యత వంటి గుణాలను అలవర్చుకొని సమాజానికి ఆదర్శపరులుగా ఎదగాలని సూచించారు. చెడు అలవాట్లు, చెడు స్నేహితులకు దూరంగా ఉండి స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి పనిచేసే విజయాన్ని సాధించడం ఖాయం అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. చట్టాన్ని గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పడం ఒకవైపు ఆనందాన్ని, మరోవైపు భావోద్వేగాన్ని కలిగించే సందర్భమని పేర్కొన్నారు. చిన్నారులుగా పాఠశాలలో అడుగుపెట్టిన విద్యార్థులు ఈరోజు జీవితంలో కొత్తదశకు అడుగుపెడుతున్నారని తెలిపారు. తదుపరి పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను, అనుభవాలను ఉపన్యాసాల రూపంలో పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు అందరిని ఆకట్టుకొని సభలో ఆనంద వాతావరణాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంపత్ సూర్యకాంత, ఉపాధ్యాయులు వేముల బాలరాజు, విజయలక్ష్మి, లింగరాజు, రవి, సోమ సుందర్, సాధన, రాధా, కృష్ణ, సుమారాణి, నాగరాజు, వీరన్న, అశోక్, పిడి మహేష్, నరేష్, కలింగయ్య, వెంకన్న, మహేష్, శ్రావణ్, సాయిరాం, వెంకటరమణ, తిరుమల, విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి, వ్యాక్సిన్ తీసుకుందాం

**గర్భాశయ క్యాన్సర్‌కు దూరంగా ఉందాం...**

**పోస్టరు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి, DMHO డాక్టర్ ధనరాజ్**

**సిద్దిపేట, జిల్లా అక్షిత ప్రతినిధి:** కలెక్టరేట్ ఛాంబర్‌లో హెచ్ పి వి వ్యాక్సినేషన్ సంబంధించిన అవగాహన పోస్టర్ను, జిల్లా కలెక్టర్, ఐవీఎూ,ప్రోగ్రామ్ ఆఫీసర్లతో కలసి విడుదల చేసారు... హెచ్ పి వి వ్యాక్సిన్ మార్చ్ 31 వ తేదీ వరకు జిల్లాలోని, జిల్లా ఆస్పత్రి గజ్వేల్, జిజిహెచ్ సిద్దిపేట, ఏరియా హాస్పిటల్ దుబ్బాక, జఎజ నంగునూరు, చేర్యాలు, మరియు జఎజ హుస్నాబాద్‌లో, 14 సంవత్సరాల వయసు గల బాలికలకు ఉచితంగా ఈ టీకాను ఇస్తామని తెలిపారు, ఈ టీకా తీసుకున్న బాలికలను గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందుతారు అని తెలిపారు,




టీకా తీసుకోవడం ద్వారా ఎటువంటి దుష్ప్రభాలు ఉండవు అని ఈ టీకా పూర్తిగా సురక్షితమని, రుతు స్రావంలో బాలికలు కూడా తీసుకోవచ్చని తెలిపారు అవకాశాన్ని 14 సంవత్సరాల వయసు గల బాలికలు తీసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఐవీఎూ డాక్టర్ ధనరాజ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దీప్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు విన్నవించిన మున్సిపల్ కార్మికులు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**
నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎం ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ లను మున్సిపల్ యూనియన్ కార్మిక సంఘం నాయకులు, మున్సిపల్ సిబ్బంది శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూల బొకేలు



అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చైర్మన్, వైస్ చైర్మన్‌లతో మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ఇతర మున్సిపాలిటీల్లో అమలవుతున్న సౌకర్యాలను ఇక్కడ కూడా వర్తింపజేయాలని విన్నవించారు. దీనిపై చైర్మన్ , వైస్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ, కార్మికుల సమస్యలను కౌన్సిల్ సమావేశంలో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెరిక శ్రీకాంత్, అధ్యక్షులు మాట్ల రాజు, కార్యదర్శి తోట సమ్మయ్య, కోశాధికారి బాబురావు, ఉపాధ్యక్షులు సిహెచ్ శంకర్, ప్రభాకర్, సాగర్, ఇస్తారి, సహాయ కార్యదర్శులు సంధ్య, చెన్నూరు లక్ష్మి, బాలేష్, కమిటీ సభ్యులు నారాయణ, జగ్గారావు, అశోక్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**దండి లక్ష్మి ,మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి:**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పట్టణ ప్రగతికి సహకరించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి అన్నారు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యచరణ ప్రణాళికలో 10 వారాల పాటు 10 అంశాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. వార్డుల్లో ఉన్న సమస్యలను వార్డ్ కౌన్సిలర్ ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మార్చి 6 నుండి 15 వరకు చేయాల్సిన కార్యక్రమాల గురించి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయన్నారు. మొదటిరోజు వార్డుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యచరణ ప్రణాళికలో ప్రజలు, ఎన్జీవోలు, పట్టణ ప్రముఖులు భాగస్వామ్యమై పట్టణ ప్రగతికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు ఆకుల రజత,పిల్లి తిరుపతి, కొండ రజిత,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఇండియా సంస్థలో డిపాజిట్ చేసిన డబ్బులు వెంటనే చెల్లించాలి

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**
సహారా ఇండియా సంస్థలో ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన డబ్బులు ఖాతాదారులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఒక సహారా బాధితుడు ప్లేకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహారా సంస్థలో వేలాది మంది సింగరేణి విశ్రాంత కార్మికులు, సీనియర్ సిటిజన్లు, వయోవృద్ధులు, ఒంటరి మహిళలు, చిరు వ్యాపారులు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, కూలి నాలి చేసుకునే పేద మరియు మధ్యతరగతి ప్రజలు పైసా పైసా పోగుచేసి కూడబెట్టుకున్న డబ్బులను ఫిక్స్డ్ డిపాజిట్‌గా పెట్టినట్లు తెలిపారు. సహారా ఏజెంట్ల మాటలు నమ్మి లక్షలాది మంది కోట్ల రూపాయలు డిపాజిట్ చేసినప్పటికీ కాలపరిమితి పూర్తై రెండు నుంచి మూడు సంవత్సరాలు గడిచినా యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడం వల్ల ఖాతాదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




బిడ్డల పెళ్లిళ్లు చేయాలి, పిల్లలను చదివించాలి, చిన్న ఇల్లు కట్టుకోవాలి అనే ఆశలతో పెట్టిన డబ్బులు తిరిగి అందక ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. పలుమార్లు సహారా కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపి, మేనేజర్లకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లభించలేదని తెలిపారు. ఈ సమస్యను ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, సానుభూతితో పరిశీలించి సహారా డిపాజిట్ దారులకు న్యాయం జరిగేలా సహకరించాలని సహారా బాధితుడు గజెల్లి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073